# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 86 పేజీలు - 6 మంగళవారం 18 ఫిబ్రవరి 2025


## ఆదాయంలో పెద్దన్న బిజెపి

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, 17:** 2023-24 ఆర్థిక సంవత్సరంలో అత్యధిక ఆదాయం ఆర్జించిన రాజకీయ పా ర్టీలో అధికార బిజెపి అగ్రభాగాన నిలిచింది. ఆ పార్టీకి రూ.4,340 కోట్లు సమకూరినట్లు అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్(ఎడిఆర్) పరిశోధనలో వెల్లడైంది. ఆరు జాతీయ పార్టీల గత ఆర్థిక సంవత్సరం ఆదాయంతో పోల్చితే 74.57 శాతంతో బిజెసి సింహభాగాన నిలిచిన ట్లు తేలింది. అయితే 4,340 కోట్ల ఆదాయం లో బిజెపి 50.96 శాతం(రూ.2211 కోట్లు) ఖర్చు పెట్టినట్లు ఏడిఆర్ పేర్కొంది. ఇక మిగతా పార్టీల విషయానికి వస్తే కాంగ్రెస్ రూ.1,225 కోట్ల ఆదాయంతో తర్వాతి స్థానంలో నిలిచిం ది. మొత్తం ఆదాయంలో కాంగ్రెస్ రూ.1,025 కోట్లు(83.69) ఖర్చు చేసిందని వివరించింది. జాతీయ పార్టీలకు అత్యధిక ఆదాయం విరాళాలు, ఎలక్టోరల్ బాండ్ల రూపంలో వెల్లువెత్తిన ట్లు ఎడిఆర్ తెలిపింది.



- ఎన్నికల కోడ్ అమల్లో లేని జిల్లాల్లో సత్వర చర్యలు
- అధికారులతో సమీక్షించిన సిఎం రేవంత్

## కొత్త రేషన్ కార్డుల జారీకి
# సిఎం ఆదేశం

**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి17:** ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోలేని జిల్లాలో వెంటనే కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని అధికారులను సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సోమవారం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్లో పౌరసరఫరాల శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. రేషన్ కార్డులపై సన్న బియ్యం పంపిణీ, కొత్త కార్డుల జారీపై అధికారులతో చర్చించారు. అలాగే.. ప్రభుత్వం జారీ చేయనున్న కొత్త రేషన్ కార్డులకు సంబంధించి పలు డిజైన్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. అర్హులందరికి రేషన్ కార్డులు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. అలాగే.. వచ్చే ఉగాది నుంచి రేషన్ కార్డులపై సన్న బియ్యం పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఒకసారి రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీమళ్లీ దరఖాస్తు చేసుకోవద్దని.. ఈ మేరకు ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. జనవరి 26న కొత్త రేషన్ కార్డుల జారీ పక్రియను తెలంగాణ ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించిన విషయం వివరాలు 2లో

# ఢిల్లీ పరిసరాల్లో స్వల్ప ప్రకంపనలు

- రిక్టర్ స్కేల్ పై భూకంపం తీవ్రత 4.0 గా నమోదు
- అప్రమత్తంగా ఉండాలని ప్రధాని మోడీ హెచ్చరిక

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఫిబ్రవరి17:** దేశ రాజధాని న్యూఢిల్లీతో పాటు పలు పరిసర ప్రాం తాల్లో సోమవారం భూకంపం సంభవించింది. తెల్లవారుజామున 5.30 గంటల ప్రాంతంలో ప్రకంపనలు చోటుచేసుకోవడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. తెల్లవారుజాము కొద్ది సెకన్ల పాటు భూమి కంపించింది. దీంతో భయాందోళనలకు గురైన ప్రజలు భయంతో రోడ్లపైకి పరుగులు తీశారు. రిక్టర్ స్కేల్ పై భూకంపం తీవ్రత 4.0 గా నమోదు అయింది. ఢిల్లీతోపాటు నోయిడా, గురుగాం ప్రాంతాల్లో



భూప్రకంపనలు సంభవించాయి.దేశ రాజధాని ఢిల్లీలో స్వల్ప భూప్రంకపనలు వచ్చాయని నేషనల్ సెంటర్ ఫర సీస్మోలజీ వివరాలు 2లో



## ఓ పెళ్లి మంటపంలో
# అరుదైన దృశ్యం

- దండలు మార్చుకున్న కెసిఆర్ దంపతులు

**తొలి అక్షరం/గజ్వేల్,ఫిబ్రవరి17:** గజ్వేల్‌లో అరుదైన దృశ్యం ఆవిష్కృతమైంది. ఓ పెళ్లికి హాజరైన కెసిఆర్ దంపతులకు అక్కడ అనుకోని ఘటన ఎదురయ్యింది. సోమవారం కెసిఆర్ బర్త్‌డే కావడంతో నిర్వాహకులు దండలు తెచ్చి ఇవ్వడంతో కెసిఆర్ దంపతులు పరస్పరం మార్చుకున్నారు. ఇకపోతే కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఎర్రవెల్లిలోని తన ఫామ్ హౌస్ కు అభిమానులు, పార్టీ కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డితో పాలు పలువురు కీలక వివరాలు 2లో

## కారణజన్ముడు కేసీఆర్ కొడుకుగా పుట్టడం నా అదృష్టం : కేటీఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి17:** కారణజన్ముడు కేసీఆర్ కొడుకుగా పుట్టడం తన పూర్వ జన్మ సుకృతమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ కేవలం తనకు మాత్రమే కాదు యావత్ తెలంగాణ జాతికి హీరో అని పేర్కొన్నారు. ఉద్యమం కోసం నడుం బిగించిన నాడు మీడియా లేదు, మద్దతు లేద గుర్తుచేశారు. మీడియా, మనీ, మజిల్ పవర్ లేకుండా తెలంగాణను సాధించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని చెప్పారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఉద్యమాన్ని నడిపారు. చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. కేసీఆర్ 71వ జన్మదినం సందర్భంగా హైదరాబాద్ వివరాలు 2లో



## కులగణన కొరివితో తలగోక్కున్న కాంగ్రెస్

- ముస్లింలను తొలగిస్తేనే బిజెపి ఆమోదిస్తుది
- కేంద్రమంత్రి బండి సంజయ్ స్పష్టీకరణ

**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి17:** కులగణనతో కాంగ్రెస్ కొరివితో తలగొక్కోంటోందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. బీసీ జాబితాలో ముస్లింలను చేర్చి బిల్లు పంపతామంటే ఆమోదించడానికి మేమేమైనా ఎడ్డోళ్లమా? అని ఆయన వ్యాఖ్యానించారు. ముస్లింలను బీసీ జాబితా నుండి తొలగించకుంటే కేంద్రం ఆమోదించే ప్రసక్తే లేదని, ముస్లింలను తొలగించి బీసీ జాబితా పంపితే వివరాలు 2లో

## కుల సంఘాలకు
# హైకోర్టు షాక్

- ఆయా భూముల్లో నిర్మాణాలకు బ్రేక్
- మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన ధర్మాసనం





## కులగణన సర్వేను ఉపయోగించుకోండి

- మరోమారు కోరిన మంత్రి పొన్నం ప్రభాకర్

**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి17:** కుల గణన వివరాల నమోదుకు తెలంగాణ ప్రభుత్వం మరో అవకాశం ప్రజలకు ఇచ్చిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సోమవారం ఆయన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేశారు. కుల సర్వే లో పాల్గొనని వారు సమాచారం ఇవ్వని వారు ఈ అవకాశాన్ని ఉపయోగించు కోవాలని సూచించారు. తెలంగాణ జనాభా లెక్కల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పినట్టు ఎవరెంతో వారికంత న్యాయం జరగాలన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. 42 శాతం రిజర్వేషన్లకు రాజకీయ విద్య ఉద్యోగ అవకాశాల్లో చట్ట బద్దత చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని పొన్నం స్పష్టం చేశారు. కులగణనలో పాల్గొనని వివరాలు 2లో

## కొత్త సిఇసి ఎంపికపై ప్రధాని
# అధ్యక్షతన కమిటీ భేటీ

- రాష్ట్రపతికి పేరును సిఫారసు చేసిన ప్రభుత్వం
- సమావేశం వాయిదాకు కాంగ్రెస్ పట్టు




**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఫిబ్రవరి17:** కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ గా జ్ఞానేశ్వర్ నియామకం ఖరారైనట్లు సమాచారం. ప్రస్తుత సిఇసి రాజీవ్ కుమార్ పదవి కాలం మంగళవారంతో ముగియనుంది. ఈ నేపథ్యంలో కొత్త సీఈసీని ఎంపిక చేసేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది.కొత్త సీఈసీగా జ్ఞానేష్ కుమార్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ పదవి కోసం కేంద్రం ఓ జాబితాను సిద్దం చేయగా.. అందులో జ్ఞానేష్ కుమార్ పేరు ముందు ఉన్నట్లు తెలుస్తోంది. 1988 బ్యాచ్‌కి చెందిన కేరళ కేడర్ ఐఏఎస్ అధికారి అయిన ఈ జ్ఞానేష్ కుమార్ వయస్సు 61 సంవత్సరాలు. సిఇసి ఎంపికపై ప్రధాని మోదీ నేతృత్వంలో న్నత స్థాయి కమిటీ భేటీ నిర్వహించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, విపక్ష నేత రాహుల్ గాంధీలు పాల్గొన్న ఈ సమావేశంలో తదుపరి సీఈసీ పేరును ఎంపిక చేసి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు సిఫార్సు చేసినట్లు సమాచారం. రాష్ట్రపతి ఆమోదం తరవాత కొత్త సీఈసీకి సంబంధించి ఓ ప్రకటన వెలువడే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుత సీఈసీ రాజీవ్ కుమార్ పదవీకాలం ఫిబ్రవరి 18తో వివరాలు 2లో



## ఆర్టీసీ ప్రయాణికులకు
# మరో గుడ్‌న్యూస్

- తెలంగాణ టు బెంగళూరు వెళ్లే ప్రయాణికులకు 10శాతం రాయితీ

**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి17:** తెలంగాణ ఆర్టీసీ ప్రయాణికులకు కాంగ్రెస్ ప్రభుత్వం మరోగుడ్‌న్యూస్ చెప్పింది. ఇప్పటికే తెలంగాణలో మహాలక్ష్మీ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా ఆధార్ కార్డ్ ఉన్న ప్రతి మహిళకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న విషయం తెలిసిందే. ప్రయాణ ఛార్జీలో ఏకంగా 10 శాతం రాయితీని ప్రకటించింది. అయితే ఇది అన్ని రూట్లలో కాదు. తెలంగాణ నుంచి బెంగళూరుకు ప్రయాణించే వారికి టిక్కెట్ ధరలో పది శాతం రాయితీ కల్పిస్తున్న ప్రకటించింది. బెంగళూరు రూట్‌లో వివరాలు 2లో

## ఓ పెళ్లి మంటపంలో అరుదైన దృశ్యం

(మొదటి పేజీ తరువాయి)

నేతలు కేసీఆర్ ను కలవడానికి వచ్చారు. కేసీఆర్ ను కలిసి బర్త్ డే విషెస్ చెప్పారు. భారీగా తరలివచ్చిన అభిమానులకు కేసీఆర్ ఫామ్ హౌస్ బాల్కనీ నుంచి అభివాదం తెలిపారు. కేసీఆర్ ఇవాళ ఫిబ్రవరి 17న 71వ పుట్టిన రోజు జరుపుకుంటున్న సంగతి తెలిసిందే.. కేసీఆర్ కు సీఎం రేవంత్ రెడ్డి స్పెషల్ గా బర్త్ డే విషెస్ చెప్పారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలని కోరారు. మంత్రి పొన్నం, ఏపీ డిప్యూటీ సీఎం పవన్, ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్, మంత్రి నారా లోకేష్ కేసీఆర్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో కూడా కేసీఆర్ బర్త్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు బీఆర్ఎస్ నేతలు. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు,కార్యకర్తలు పాల్గొన్నారు. హరీశ్ రావు, కేటీఆర్,తలసాని పలువురు నేతలు 71 కిలోల కేక్ కట్ చేశారు.

## కులగణన కొరివితో తలగోక్కున్న కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రాన్ని ఒప్పించే బాధ్యత మాదే అని బండి సంజయ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందో ఊడుతుందో.. తెలియదని, ఐఏఎస్ లను తప్పు చేయాలని ముఖ్యమంత్రే అంటారా అని బండి సంజయ్ అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర కేబినెట్ మంత్రుల్లో, కాంగ్రెస్ ఎమ్మెల్యేల మధ్య చీలిక వచ్చిందని, కొందరు మంత్రులు ప్రతి పనికి 15 శాతం కమిషన్ దండుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ అంటేనే బాకీల సర్కార్.. మేధావులారా?. బాకీల సర్కార్ ను బండకేసి బాదండి.. 3 ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ గెలవబోతోందని ఆయన అన్నారు. అంతేకాకుండా..'ఇకపై ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించేది బీజేపీనే.. ఓట్లు అడిగే బీజేపీకే ఉంది.. ఉద్యోగులు, నిరుద్యోగుల పక్షాన నిరంతరం కొట్లాడి జైలుకు వెళ్లింది బీజేపీ కార్యకర్తలే.. ఏనాడైనా టీచర్లు, నిరుద్యోగుల పక్షాన కాంగ్రెస్ కొట్లాడిందా అని అన్నారు. ..బీఆర్ఎస్ పనైపోయింది. అందుకే అభ్యర్థిని కూడా నిలబెట్టలేకపోయింది.. కాంగ్రెస్ తో కుమ్మక్కై బీజేపీని ఓడించాలని బీఆర్ఎస్ చూస్తోంది,.. క్రైస్తవుల్లో చాలా మంది ఎస్సీ సర్టిఫికెట్లు తీసుకుంటూ ఎస్సీలను మోసం చేస్తున్నారు.. ఇంత జరుగుతుంటే సంఘాలు ఎందుకు స్పందించడం లేదన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి కొమ్ముకాయడమే కుల సంఘాల పనా?.. మేధావులారా?. కాంగ్రెస్‌ను ఓడించండి? బీజేపిని గెలిపించండి' అని బండి అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి17:** ద్విచక్ర వాహనాన్ని ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో ఇద్దరు మృతి చెందిన సంఘటన సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో సోమవారం చోటుచేసుకుంది... పోలీసుల వివరాల ప్రకారం... మండలంలోని గొట్టిగార్పల్లి సమీపంలో ఎదురుగా వస్తున్న బైకును ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. దీంతో మోటారు సైకిల్‌పై వెళ్తున్న ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సంగారెడ్డి జిల్లా దవాఖానకు తరలించారు. మృతులను జహీరాబాద్ మండలం అర్జునాయక్ తాండాకు చెందిన రాథోడ్ శంకర్, పవన్‌గా గుర్తించారు. జహీరాబాద్ నుంచి సిద్ధాపూర్ తాండాలోని తమ బంధువుల ఇంటికి వెళ్తుండగా ప్రమాదం జరిగిందని తెలిపారు. కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## కొత్త సిఇసి ఎంపికపై ప్రధాని అధ్యక్షతన కమిటీ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ముగియనుండడంతో ఎంపిక కమిటీ సమావేశమైంది. అయితే కొత్త సీఈసీ ఎంపికను వాయిదా వేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. సీఈసీ ఎంపిక పక్రియను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను ఫిబ్రవరి 19న సుప్రీం కోర్టు విచారించనున్నందున దీన్ని వాయిదా వేయాలని కాంగ్రెస్ నేత అభిషేక్ మనుసింఘ్వీ కోరారు. సీఈసీ సెలక్షన్ కమిటీ మార్గదర్శకాల్లో కొన్ని సవరణలతో ప్రభుత్వం నియంత్రణ కోరుకుంటున్న విషయం అర్థమవుతోందన్నారు. అయితే, ఈ భేటీకి రాహుల్ గాంధీ హాజరయ్యారని చెప్పినప్పటికీ.. అందులో ఏం మాట్లాడారనే విషయాన్ని మాత్రం సింఘ్వీ వెల్లడించలేదు.

## ఆర్టీసీ ప్రయాణికులకు మరో గుడ్‌న్యూస్

(మొదటి పేజీ తరువాయి)

నడిచే అన్ని సర్వీసుల్లోనూ రానుపోనూ ఈ రాయితీ వర్తించనుంది. ఈ రాయితీ వల్ల ఒక్కొక్కరికి రూ.100 నుంచి రూ.160 వరకూ ఆదా అవుతుందని ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఈ రూట్ లో టికెట్ల ముందస్తు రిజర్వేషన్ కోసం వెబ్ సైట్‌ని సంప్రదించాల్సింది సూచించారు. అయితే తెలంగాణ నుంచి చాలా మంది బెంగళూరు సిటీకి వెళ్తుంటారు. వ్యాపార పనులపై, అలాగే ఉద్యోగ రిత్యా అక్కడ పనిచేసే వారు కూడా తరచూ బెంగళూరుకు రాకపోకలు సాగిస్తూ ఉంటారు. ఇలాంటి వారికి ఇప్పుడు టీజీఎస్ ఆర్టీస్ ప్రకటించిన ఈ రాయితీ ఎంతో మేలు కూరుతుంది.




## ఢిల్లీ పరిసరాల్లో స్వల్ప ప్రకంపనలు

(మొదటి పేజీ తరువాయి)

ఎక్స్ వేదికగా తెలిపింది. భూకంప కేంద్రం లోతు కేవలం 5 కిలోమీటర్లు మాత్రమేనని స్పష్టం చేసింది. కొన్ని సెకన్ల పాటు మాత్రమే భూమి కంపించడంతో భయాందోళనలకు గురైన జనం ఇళ్లలోంచి బయటకు పరుగులు తీశారు. మంచం నుండి కిటికీ వరకు ప్రతిదీ కదలడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. దిల్లీ, నోయిడా, గురుగ్రామ్ ప్రాంతాల్లో కొన్ని సెకన్ల పాటు భూమి కంపించింది. రిక్టర్ స్కేల్‌పై దీని తీవ్రత 4.0గా నమోదైంది. ధౌలా కాన్‌లోని దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ కాలేజీ సమీపంలో 5 కిలోమీటర్ల భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ప్రకంపనలు సంభవించిన సమయంలో భారీ శబ్దం వినిపించడంతో ప్రజలు భయభ్రాంతులకు లోనయ్యారు. ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఇప్పటివరకు ఎలాంటి ఆస్తి, ప్రాణనష్టం సంభవించలేదని అధికారులు తెలిపారు. ఢిల్లీలో సంభవించిన భూకంపంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. మళ్లీ భూప్రకంపనలు వచ్చే అవకాశం ఉందని... అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో ప్రకంపనలు చోటుచేసుకున్నాయని, ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. భద్రతా చర్యలు పాటించాలని, పరిస్థితులను అధికారులు సునిశితంగా పరిశీలిస్తున్నారని ప్రధాని మోదీ సోషల్ మీడియాలో పోస్టు చేశారు. 'దిల్లీ, పరిసర ప్రాంతాల్లో ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలి. భద్రతా చర్యలు పాటించాలి. మళ్లీ ప్రకంపనలు వచ్చే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలి. పరిస్థితులను అధికారులు సునిశితంగా పరిశీలిస్తున్నారని ప్రధాని మోదీ వెల్లడించారు.

## కుల సంఘాలకు హైకోర్టు షాక్

- ఆయా భూముల్లో నిర్మాణాలకు బ్రేక్
- మద్యంతర ఉత్తర్వులు జారీ చేసిన ధర్మాసనం



**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి17:** కెసిఆర్ హయాంలో వివిధ కులసంఘాలకు కేటాయించిన భూముల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లిలో కమ్మ, వెలమ, విశ్వబలిజ కాపు సంఘాలకు కేటాయించిన భూముల్లో ఇకపై ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఒకవేళ ఇప్పటికే నిర్మాణాలు చేపట్టి ఉన్నట్లయితే అవి తుది తీర్పునకు లోబడి ఉంటాయని గతంలోనే ఉత్తర్వులున్నాయనీ.. వీటితోపాటు ఇకపై ఎలాంటి నిర్మాణాలు, చేపట్టరాదని వెలమ, కమ్మ, విశ్వబలిజ కాపు సంఘాలకు ఆదేశాలు జారీ చేసింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం ఖానామెట్‌లో కమ్మ, వెలమ సంఘాల కమ్యూనిటీ భవనాలకు ఐదెకరాలు, విశ్వ బలిజ కాపు సంఘం కమ్యూనిటీ భవనానికి ఆరెకరాలకు పైగా భూమిని కేటాయిస్తూ ప్రభుత్వం వేర్వేరు జీవోలు జారీ చేసింది. ఈ జీవోలపై రిటైర్డ్ ప్రొఫెసర్ వినాయక్ రెడ్డి, న్యాయవాది సుంకర నరేష్ వేర్వేరుగా ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేశారు. దీనిపై తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్, జస్టిస్ రేణుక యారాలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ ప్రభుత్వం కుల సంఘాలకు నామమాత్రపు ధరకే భూమిని కేటాయించిందన్నారు. ఇందులో నిర్మాణాలు జరగకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని, ఆ జీవోలను కొట్టివేయాలని కోరారు. వాదనలను విన్న ధర్మాసనం ప్రభుత్వ వివరణ కోరుతూ విచారణను మార్చి 7కు వాయిదా వేసింది.

## మోదీ బీసీ అయితే మాకేంది? ఓసీ అయితే మాకేంది?: కవిత

- బీసీల జనాభాను కరెక్ట్‌గా లెక్కించాలనేదే తమ డిమాండ్ కవిత
- కాంగ్రెస్, బీజేపీలు ప్రజలను పట్టించుకునే పరిస్థితి లేదని మండిపాటు
- ప్రతిరోజు రాష్ట్రంలో కేసీఆర్‌ను తలుచుకోని గుండె లేదని వ్యాఖ్య



**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి17:** ఒక్క సంవత్సరంలోనే తెలంగాణ ప్రజలు టిఆర్ఎస్ ప్రభుత్వం వైపు ప్రజలు మొగ్గు చెబుతున్నారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రజలలో విశ్వాసం కోల్పోయారని సమస్త గత ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పేందుకు వీళ్ళు ఊరుతున్నారని ఆమె ఈ సందర్భంగా కొన్ని యాదారు. మోడీ ఓసి అయితే మాకేమిటి బీసీ అయితే మాకె ఏమిటి...? ఈ రెండు ప్రభుత్వాలు బీసీ కులగణన అంశం నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు కాంగ్రెస్, బీజేపీలు నాటకాలు ఆడుతున్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. తెలంగాణ కుల సర్వేలో బీసీల తప్పుడు లెక్కలపై జరుగుతున్న చర్చను పక్కదోవ పట్టించడానికి... మోదీ బీసీనా? కాదా? అనే చర్చకు సీఎం రేవంత్ రెడ్డి తెరలేపారని విమర్శించారు. రాహుల్ గాంధీది ఏ మతమంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆ చర్చను కొనసాగించే ప్రయత్నం చేశారని దుయ్యబట్టారు. కాంగ్రెస్, బీజేపీలు ప్రజలను పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. మోదీ బీసీ అయితే మాకేంది? ఓసీ అయితే మాకేంది? అని కవిత అన్నారు. బీసీల జనాభాను కరెక్ట్ గా లెక్కించాలనేదే తమ డిమాండ్ అని చెప్పారు. పక్కా లెక్కలతో అసెంబ్లీలో కాంగ్రెస్ బిల్లు పెట్టాలని... దాన్ని కేంద్రంలో బీజేపీ ఆమోదించాలని అన్నారు. ఇది చేయకుండా మోదీ కులం గురించి, రాహుల్ మతం గురించి మాట్లాడుకుంటున్నారని మండిపడ్డారు. బీసీ బిడ్డలను మోసం చేయవద్దని హెచ్చరించారు. వంకర టింకర మాటలు మాట్లాడుతూ ప్రజలను రేవంత్ రెడ్డి ఆగం చేస్తున్నారని దుయ్యబట్టారు. 14 నెలల పాలనలో ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం నరకం చూపిస్తోందని అన్నారు. ప్రాణాన్ని పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ధీరుడు కేసీఆర్ అని చెప్పారు. రాష్ట్రంలో కేసీఆర్ ను తలుచుకోని గుండె లేదని అన్నారు. ప్రజల హక్కుల కోసం పోరాటం చేశారు కాబట్టే... కేసీఆర్ ను ప్రజలు ఆదరిస్తున్నారని చెప్పారు. అందరి ఆశీర్వాదంతో, తన శక్తియుక్తులతో రాష్ట్రాన్ని కేసీఆర్ ముందుకు తీసుకెళతారని అన్నారు.

## కులగణన సర్వేను ఉపయోగించుకోండి

(మొదటి పేజీ తరువాయి)

వారు ఈనెల 28 వరకు నమోదు చేసుకోవచ్చని, దీని కోసం టోల్ ఫ్రీ నం. 040-211 11111ను ఏర్పాటు చేయడం జరిగిందని, తాము కుల సర్వేలో పాల్గొనలేదని ఫోన్ చేసిన వారి ఇంటికి వెళ్లి ఎన్యుమరేటర్లు వెళ్లి వివరాలు నమోదు చేయాలన్నారు. ఎంపిడిఒ కార్యాలయం, వార్డు ఆఫీసులకు వెళ్లి కూడా వివరాలు నమోదు చేసుకోవచ్చని పొన్నం సూచించారు. ఆ÷-లనైన్ లో నమోదు చేసుకునే వారు కులగణన కోసం ఇక్కడ క్లిక్ చేయాలని సూచించారు, కులగణన సర్వేలో 3,56,323 కుటుంబాలు పాల్గొనలేదన్నారు. సర్వేలో పాల్గొని అందుతున్న పథకాలు అర్హులుగా ఉండాలన్నారు. ఎక్కడెక్కడ కుల సర్వేలో పాల్గొనలేదో అక్కడ కుల సంఘాల నేతలు, మేధావులు ప్రొఫెసర్లు వారికి అవగాహన కల్పించాలని, వారిని భాగస్వామ్యం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

## కొత్త రేషన్ కార్డుల జారీకి సిఎం ఆదేశం

(మొదటి పేజీ తరువాయి)

తెలిసిందే. అయితే, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో కొత్త రేషన్ కార్డుల జారీ పక్రియ ఆగిపోయింది. కొందరికి రేషన్ కార్డులు జారీ చేసి.. మరికొందరికి ఇవ్వకపోవడంతో దరఖాస్తుదారుల్లో అయోమయం నెలకొంది. దీంతో అప్రమత్తమైన సీఎం రేవంత్.. రేషన్ కార్డుల జారీపై కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎమెల్సీ కోడ్ అమల్లో లేని జిల్లాలో వెంటనే రేషన్ కార్డులు జారీ చేయాలని ఆదేశించారు. ఉమ్మడి జిల్లాల వారీగా చూస్తే.. ఖమ్మం, నల్లగొండ, వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాలో మాత్రం ఎన్నికల కోడ్ అమల్లో లేదు. సీఎం ఆదేశాలతో ఈ మూడు జిల్లాల్లో రేషన్ కార్డుల జారీ పక్రియ షురూ కానుంది. తెలంగాణ రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించి కమిషనర్ శాసనాలు ఇవ్వడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. రేషన్ కార్డుల జారీ పక్రియ అర్హులందరికీ అందుబాటులోకి రానివ్వాలని, ఈ పక్రియ త్వరగా ప్రారంభించమని ఆయన్ని కోరారు. ఈ సమీక్షలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి , ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్న జిల్లా కేంద్రాలు మినహాయించి మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ వంటి జిల్లాల్లో కొత్త రేషన్ కార్డుల జారీ పక్రియను ప్రారంభించనున్నారు. రేషన్ కార్డుల తొలగింపు విధానంలో ఎన్నికల కోడ్ ఉనికి చాలా సమయానికి మలచేందుకు గమనించి, మొదటి సారి ఎంపిక చేయడానికి ప్రత్యుత్తరంగా జారీ లో తిరుగుబాటు పనిలో దీర్ఘ కార్యక్రమాలు ఉండాయి.

## కారణజన్ముడు కేసీఆర్ కొడుకుగా పుట్టడం నా అదృష్టం : కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ భవన్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలిలో విపక్ష నేత మధుసూధనా చారి, ఎమ్మెల్యే హరీశ్ రావు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణను స్వప్నించి సాకారం చేసిన మహోన్నతుడు కేసీఆర్ అని చెప్పారు. రాష్ట్రంలో ఎవరిని కదిపినా మళ్లీ కేసీఆర్ రావాలంటున్నారని వెల్లడించారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలనే లక్ష్యంతో అందరం కలిసి పనిచేద్దామన్నారు. కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ జాతిది వీరోచితమైన చరిత్ర అని మండలిలో విపక్ష నేత మధుసూదనా చారి అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ఎంతో నష్టపోయిందని చెప్పారు. ఈ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని చూసి కేసీఆర్ చలించిపోయారని తెలిపారు. తెలంగాణ ఏర్పాటును అడ్డుకునేందుకు ఎన్నో కుట్రలు జరిగాయని వెల్లడించారు. స్వరాష్ట్ర ఏర్పాటు తర్వాత కేవలం ఏడాదిలో దేశం మొత్తం మనవైపు చూసేలా తయారు చేశారని చెప్పారు. తెలంగాణను ఆకాశమంత ఎత్తుకు తీసుకెళ్లిన నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. కేసీఆర్ సత్తా ఏంటో చంద్రబాబు, వైస్సార్‌కు తెలుసని వెల్లడించారు.**కేసీఆర్ అంటే నాలుగుకోట్ల మంది ప్రజల భావోద్వేగం : హరీశ్‌రావు..** కేసీఆర్ అంటే నాలుగు కోట్ల మంది ప్రజల భావోద్వేగమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. కేసీఆర్‌కు తెలంగాణకు ఉన్న బంధం పేగు బంధమని చెప్పారు. కేసీఆర్ ది తెలంగాణ ప్రజలది తల్లీబిడ్డల బంధమని తెలిపారు. 1969 మలిదశ ఉద్యమ సమయంలో కేసీఆర్ వయసు 15 ఏండ్లని, అప్పుడే జై తెలంగాణ అని నినదించిన నాయకుడని చెప్పారు. వేల గంటల మేధోమథనం తర్వాత కేసీఆర్ తెలంగాణ ఉద్యమానికి శ్రీకారం చుట్టారన్నారు. తెలంగాణ కోసం అన్ని పదవులు త్యాగం చేసిన నాయకుడని తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ లాంటి ఎంతో మంది మేధావులు కేసీఆర్ వెంట నడిచారన్నారు. ఉద్యమ సమయంలో కేసీఆర్ను ఎన్నో రకాలుగా వేధించారని చెప్పారు. తెలంగాణ వచ్చిందంటే కేసీఆర్ మొండి పట్టుదలే కారణమని తెలిపారు.

## కులగణను పక్కదారి పట్టించే యత్నాలు

- రాహుల్ కులం పేరుతో బిజెపి వ్యర్థ రాజకీయం
- బండి వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి సీతక్క

**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి17:** లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యల పట్ల మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టి జనాభా ప్రాతిపదికన సంక్షేమ ఫలాలు, రిజర్వేషన్లు కల్పించాలన్నదే రాహుల్ గాంధీ అభిమతమని స్పష్టం చేశారు. బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్ది న్యాయం చేయాలని రాహుల్ గాంధీ కులగణన కోసం డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ..రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా బీసీ కులగణన కోసం పట్టుబడుతున్నారన్నారు. కులగణన అంశాన్ని పక్కదారి పట్టించేందుకు రాహుల్ గాంధీని బీజేపీ నేతలు టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. త్యాగాల కుటుంబం నుంచి వచ్చిన రాహుల్ విజన్ ఉన్న నాయకుడని తెలిపారు. 30 సంవత్సరాలుగా ఎలాంటి మంత్రి పదవుల్లో లేకుండా దేశం కోసం పనిచేస్తున్నారని చెప్పుకొచ్చారు. అందుకే గ్రామ స్థాయి నుంచి ప్రధాని వరకు రాహుల్ గాంధీని టా÷-గ్గ÷ట్ చేస్తూ కించపరిచే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. విద్వేష, విధ్వంసమే బీజేపీ విధానమని వ్యాఖ్యలు చేశారు. ప్రేమ, శాంతి, సమానత్వం కోసం రాహుల్ గాంధీ పనిచేస్తున్నారని చెప్పారు. బీజేపీ విద్వేష విధ్వంసాలు కావాలో.. కాంగ్రెస్ శాంతి, సమానత్వం, అభివృద్ధి కావాలో ప్రజలు తేల్చుకోవాలన్నారు. కుల గణన అంశాన్ని డైవర్ట్ చేయడం కోసమే రాహుల్ మతంపై చర్చ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లుగా దేశం కోసం, పేద ప్రజల సంక్షేమం కోసం బీజేపీ చేసింది ఏమీ లేదన్నారు. విభజన రాజకీయాలతో పదవులు పొందటం బీజేపీ నేతల నైజమని వ్యాఖ్యలు చేశారు. రాహుల్ పదవుల కోసం పాకులాడే మనిషి కాదన్నారు. త్యాగాల వారసత్వంతో సమాజ అభివృద్ధి కోసం, సమసమాజ లక్ష్యం కోసం రాహుల్ పోరాటం చేస్తున్నారని వెల్లడించారు. ఆదాని ఆస్తుల పెంపకం కోసం రాహుల్ పనిచేయటం లేదని తెలిపారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి, అంతరాలు లేని సమాజమే రాహుల్ గాంధీ లక్ష్యమని స్పష్టం చేశారు. బీజేపీ విద్వేష రాజకీయాలతో సమాజం వెనుకబాటుకు లోనవుతోంద న్నారు. తొలి ప్రధాని నెహ్రూ నుంచి మన్మోహన్ సింగ్ వరకు చేపట్టిన సంస్కరణలే దేశాన్ని నిలబెడుతున్నాయని తెలిపారు. రాజ్యాంగ మీద ప్రమాణం చేసి కేంద్ర మంత్రి అయిన బండి సంజయ్ నిర్దేశ ప్రసంగాలు చేస్తూ రాజ్యాంగాన్ని అవమానిస్తున్నారన్నారు. అణగారిన వర్గాలు, పేద ప్రజలంటే బీజేపీకి పట్టదని.. ప్రజలంతా బీజేపీ నైజాన్ని గ్రహించాలని మంత్రి సీతక్క పేర్కొన్నారు.



## వీరన్న - ఉమామహేశ్వరి వివాహ మహోత్సవానికి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించిన మేకల నాగన్న యాదవ్



**తొలి అక్షరం/కురవి, ఫిబ్రవరి 17:** మహబూబాబాద్ జిల్లా రాజోలు గ్రామ వాస్తవ్యులు కేదాసీ వీరన్న ఉమామహేశ్వరి వివాహ వేడుకలు పాల్గొని నూతన వధూవరులను అక్షింతల చేసి ఆశీర్వదించిన మేకల నాగన్న యాదవ్ పడాల మలయ్య తక్కలపల్లి వెంకటరమణ బొడ్డు జగన్ చెవుల ఎంకన్న పోగులు రామ్మూర్తి గోపి సురేష్ దసురు తదితరు పాల్గొన్నారు

## రాజోలులో లింగామంతుల మంతుల జాతర

**- సందర్భంగా ఊరేగింపు కార్యక్ర మహోత్సవనికి ముఖ్య అతిధిగా పాల్గొన్న మేకల నాగన్న యాదవ్**



**తొలిఅక్షరం/కురవి ఫిబ్రవరి 17:** మహబూబాద్ జిల్లా కురవి మండలం రాజోలు గ్రామంలో ఈరోజు జరిగిన లింగమంతులు జాతరకు గంపలు ఊరేగింపు దప్పు సబ్బులు గజ్జల మొతలు వీర కోలా ఆనంద కోలహాలంగా రాజోలు గ్రామంలో యాదవులు పెద్దగట్టు జాతరకు సూర్యపేట జిల్లా కొలువు తీరినటువంటి యాదవుల అందరూ అతిపెద్ద జాతరైనటువంటి లింగమంతుల స్వామి బయలుదేరిన రాజోలు గ్రామ వాస్తవ్యులు మల్లేష్ యాదవ్ . లింగస్వామి యాదవ్ కుర్రి వీరస్వామి యాదవ్ మూడు కుటుంబాలు పెద్ద ఎత్తున ఊరేగింపుతో జాతరకు వెళ్లడం జరిగింది ఈ ఊరేగింపు కార్యక్రమంలో మేకల నాగన్న యాదవ్ కూడా పాల్గొనడం జరిగింది

## కలుపు మందు తాగిన వ్యక్తి ... చికిత్స పొందుతుండగా మృతి



**తొలి అక్షరం/దంతాలపల్లి ఫిబ్రవరి 17:** దంతాలపల్లి మండలంలోని బీరిశెట్టిగూడెం గ్రామానికి చెందిన మిడతపల్లి ప్రశాంత్ (తండ్రి ) మైసయ్య వయసు 28 సంవత్సరాలు అను వ్యక్తి తన తండ్రి మరణం అనంతరం మానసిక క్షోభానికి గురై మద్యానికి బానిసయ్యి 15.2.25 రోజున మధ్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయంలో వ్యవసాయానికి ఉపయోగించే కలుపు మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేయగా కుటుంబ సభ్యులు చూసి తొర్రూరులోని శ్రీ సాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా తేదీ 16.2.25 రోజున రాత్రి 11.15 నిమిషాల సమయంలో చనిపోయినాడు అని సోమవారం రోజు ఉదయం మృతుని తల్లి మిడతపల్లి ఎల్లమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పంచనామా నిర్వహించనైనది అని స్థానిక ఎస్సై పిల్లల రాజు తెలిపారు.

## పది పరీక్షల ఇంటర్నల్ మార్కుల పరిశీలన షురూ.

**తొలి అక్షరం/నెక్కొండ, ఫిబ్రవరి 17:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో మార్చిలో జరగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పాఠశాల స్థాయిలో కేటాయించబడిన ఎస్, ఎస్, సి ,ఇంటర్నల్ మార్కుల పరిశీలన కార్యక్రమం నెక్కొండ మండలంలో మొదలైంది. మండలంలోని అప్పలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎం.రంగారావు ఆధ్వర్యంలో సునీల్ కుమార్,లక్ష్మణులతో కూడిన పరిశీలక బృందం విద్యార్థుల రికార్డులు,రిజిస్టర్లు, ఫార్మేటివ్ అసెస్మెంట్ లో కూడా సాధించిన మార్కులు పరిశీలించారు. ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు, పరీక్షల విభాగం ఇంచార్జ్ బూరుగుపల్లి శ్రవణ్ కుమార్, ఆధ్వర్యంలో పరిశీలన కార్యక్రమం సాగింది. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గీత యాకయ్య, భూలక్ష్మి, వెంకట్రాజం, దయాకర్,రమేష్ పాల్గొన్నారు.



## బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాట్లులో బిజెపి దిగజారుడు వైఖరి మానుకోవాలి



**తొలి అక్షరం/నరసింహుల పేట ఫిబ్రవరి 17:** తెలంగాణ ఆంధ్ర విభజన చట్టంలో చేసిన చట్టాన్ని తుంగలో తొక్కి బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయలేమని బిజెపి కేంద్రమంత్రి అనడం బిజెపి దిగజారుడు తనానికి నిదర్శనం అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అల్వాల వీరయ్య జిల్లా కమిటీ సభ్యులు గునిగంటి మోహన్ అన్నారు సోమవారంమండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సిపిఎం ఉమ్మడి నరసింహుల పేట మండల కమిటీ సమావేశం మండల కమిటీ సభ్యులు కొమ్మినేని రామేశ్వరం అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో వీరయ్య మాట్లాడుతూ బయ్యారంలో నాణ్యమైన ఇనుము కుంటి సాకులు చెప్పడం తెలంగాణకు అన్యాయం చేయడమేనని గతంలో కేంద్ర ఉక్కు శాఖ మంత్రి వీరేంద్ర సింగ్ తెలంగాణ పర్యటనకు వచ్చినప్పుడు తెలంగాణలో అపారమైన ఖనిజ సంపద ఉందని దీన్ని ఉపయోగించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు మంత్రులు ఇప్పుడు పొంతన లేని మాటలు మాట్లాడుతున్నారని అన్నారు ఖమ్మం గార్ల నేలకొండపల్లి కరీంనగర్ ప్రాంతాలలో 1,41 672 వేల ఎకరాల్లో విస్తారమైన కన్య సంపద ఉందని నిపుణులు తేల్చారు భయ్యారానికి 180 కిలోమీటర్ల దూరంలో చతిస్గడ్ బైలాజిల్లా లో విస్తారమైన ఖనిజ సంపద ఉంది ఇప్పటికైనా కుంటి సాకులు ఆపి బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తే 30 వేల మందికి ఉద్యోగాలు పరోక్షంగా మరో లక్ష మందికి ఉపాధి దొరుకుతుందని జిల్లాలో నిరుద్యోగాన్ని తగ్గించవచ్చు అన్నారు పార్లమెంట్లో చేసిన చట్టాన్ని కూడా బిజెపి ప్రభుత్వం అమలు చేయడం లేదని ఉక్కు ఫ్యాక్టరీ కోసం జిల్లా వ్యాప్తంగా నిరుద్యోగ యువతను కదిలించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు సిపిఎం మండల నాయకులు బండి శ్రీనివాస్ పయ్యావుల మల్లయ్య బానోతు సర్వం కొమ్మినేని వెంకట్రాం నరసయ్య మందుల యాకూబ్ పాల్గొన్నారు

## ఘనంగా మాజీ కేసీఆర్ జన్మదిన వేడుకలు

**• వందమంది విద్యార్థులకు పెన్నులు**

**నోట్ బుక్స్ పంపిణీ చేసిన మాజీ యూత్ అధ్యక్షులు బండి రమేష్**



**తొలి అక్షరం/నరసింహుల పేట ఫిబ్రవరి 17:** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు భారత రాష్ట్ర సమితి అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకిరైతు బాంధవుడు కారణజన్ముడు అపర భగీరథుడు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ బిఆర్ఎస్ నాయకులు మండల మాజీ యూత్ అధ్యక్షులు.బండి రమేష్ ఆధ్వర్యంలో సోమవారంనరసింహుల పేట మండల కేంద్రంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నోటుబుక్కులు పెన్నులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఈ కార్యక్రమంలో జొన్న గడ్డ వెంకన్న. ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు రవి. ఎర్రచక్ర తండా గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీను తో పాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు


**• ఘనంగా నిర్వహించిన మండల అధ్యక్షుడు తాతా గణేష్**






**తొలి అక్షరం న్యూస్/బయ్యారం ఫిబ్రవరి 17:** మహబూబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో ఈరోజు జరిగిన తెలంగాణ జాతిపిత కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన మండల పార్టీ అధ్యక్షులు తాత గణేష్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా కేసీఆర్ అభిమానులు నాయకులు ప్రతి ఒక్కరు మూడు మొక్కలు నాటి కెసిఆర్ కి శుభాకాంక్షలు తెలియజేయాలని అలాగే తెలంగాణ అభివృద్ధి కెసిఆర్ వల్లనే సాధ్యమని మరి ఎవరి వల్ల కూడా బంగారు తెలంగాణ సాధ్యపడదని తెలియజేశారు ఈ సందర్భంగా బయ్యారం మండల బిఆర్ఎస్ పార్టీ కుటుంబాలకు మళ్లీ కెసిఆర్ పాలన వస్తేనే ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని అన్నరు ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన విషయం ప్రజలందరూ చూస్తున్నారు అతి తొందరలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు స్వస్తి చెప్పి కేసీఆర్ ప్రభుత్వాన్ని గెలిపించుకుంటారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాత గణేష్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ ఆర్ వి మురళి నాయక్ రావూరి శరత్ దాసరి రాము రసూల్ యాకయ్య ప్రవీణ్ గంట రాము మందుల గణేష్ వీరభద్రం బొడ్డు నరసయ్య బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు బయ్యారం మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## సుప్రియ సందీప్ రావు దంపతులు ఆశీర్వదించిన తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు పోతుల దిలీప్





**తొలి అక్షరం/హనుమకొండ, ఫిబ్రవరి 17:** హనుమకొండ శ్యామల గార్డెన్లో ఫంక్షనాల్లో కోమల్ల అశోక్ రావు రమాదేవి దంపతులకు కుమార్తె చి “ల” స “ సుప్రియ సందీప్ రావు దంపతుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ఆశీర్వదించిన జర్నలిస్టు యూనియన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పోతుల దిలీప్ యాదవ్ కురవి మాజీ జెడ్పిటిసి బండి వెంకటరెడ్డి. రాజోలు మాజీ సర్పంచ్ మారుగాని వీరభద్రం బిఆర్ఎస్ సీనియర్ నాయ కులు పోతుల రామ్మూర్తి యాదవ్ కాంగ్రెస్ నాయకులు పెద్దబోన శీను రాజులు కాంగ్రెస్ నాయకులు తక్కెన పల్లి వెంకటరమణ పాల్గొన్నారు

## శ్రీ రాజరాజేశ్వర నవగ్ర ప్రసన్నాంజనేయ స్వామి 19వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు

**• కరపత్రాల ఆవిష్కరణ: తాసిల్దార్ నాగరాజు, ఎస్ఐ సురేష్**

**• ఆలయాలు సంస్కృతికి నిదర్శనం**



**తొలి అక్షరం/నర్సింహులపేట,ఫిబ్రవరి17:** సనాతన హైందవ ధర్మానికి,సంస్కృతికి ఆలయాలు నిదర్శనమని నర్సింహులపేట తహశీల్దార్ నాగరాజు,ఎస్సై సురేష్ పేర్కొన్నారు.మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర నవగ్రహ ప్రసన్నాంజనేయ స్వామి 19వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల కరపత్రాలను సోమవారం శివాలయంలో ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఆలయాలను సంరక్షించుకోవాలని,ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలని సూచించారు. ప్రధాన అర్చకులు దేవేంద్ర శర్మ, బొల్లం రమేష్ బాబు,కొండబత్తిని జగదీశ్వర్, కొండబత్తిని రమేష్, అలువాల నవీన్,వేముల నరసింహా రెడ్డి,బోల్లోజు శ్రీనివాసచారి కే సిహెచ్ శ్రీనివాస్.మధు. నరసింహారెడ్డి. బండ బిక్షం రెడ్డి. సంకపల్లి నరసింహారెడ్డి.తదితరులు ఉన్నారు.

## బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ స్థాపించాలి

**• కేంద్ర ప్రభుత్వం విభజన హామీని అమలుపరచాలి • బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ సాధన కోసం 24న ఇల్లందులో అఖిలపక్ష సదస్సు**



**తొలి అక్షరం/డోర్నకల్ ఫిబ్రవరి 17:** తెలంగాణ రాష్ట్ర ఏర్పాట్లులో విభజన హామీగా ఇచ్చినటువంటి బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాట్లులో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ సాధన కోసం ఈనెల 24న ఉదయం 10 గంటలకు ఇల్లందులో పాత బస్టాండ్ లోని “అయిత” ఫంక్షన్ హాల్ యందు అఖిలపక్ష రాజకీయ పార్టీలు, ప్రజా,ఉద్యమ సంఘాల ఆధ్వర్యంలో సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు గిన్నారపు మురళీతారకరామారావు తెలియజేశారు, ఈ సదస్సుకు తెలంగాణ జన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, సిపిఐ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే శ్రీ కూనంనేని సాంబశివరావు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోపగాని శంకర్రావు, మరియు వివిధ రాజకీయ,ప్రజా,ఉద్యమ సంఘాల రాష్ట్ర, జిల్లాల బాధ్యులు పాల్గొంటారని ఆయన తెలియజేశారు కావున ఈ సదస్సును అన్ని మండలాల రాజకీయ, ప్రజా, ఉద్యమ సంఘాల నాయకులు, కార్యకర్తలు, మేధావులు, కవులు, కళాకారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు

## గూడూరులోని పలు విద్యాసంస్థలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్





**తొలి అక్షరం/మహబూబాబాద్ ఫిబ్రవరి 17:** మహబూబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో ఉన్న తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్, మహాత్మ జ్యోతిరావు పూలే హాస్టల్ (బాలికలు) లను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ఈ సందర్భంగా ఆయన వసతి గృహంలోని కిచెన్ షెడ్, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్, స్టడీ రూమ్, టాయిలెట్స్, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు,ఉదయం బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్నం భోజనం, రాత్రిడిన్నర్, మెనూ ప్రకారం పక్కాగా అమలు చేయాలని నాణ్యమైన ఆహార పదార్థాలను వెంట వెంటనే తయారుచేసి అందించాలన్నారు, విద్యాసంస్థలలో ఉత్తమ ప్రతిభ కనబరచడానికి ప్రతి సబ్జెక్టుల వారిగా ప్రత్యేక శ్రద్ధ వహించి పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్య బోధనలు అందించాలన్నారు,పిల్లలకు షెడ్యూల్ ప్రకారము వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు, వారి యొక్క వ్యక్తిగత వివరాలు, ఆరోగ్య విద్య విషయాలపై ప్రతినిత్యం గమనిస్తూ ఉండాలని వార్డెన్స్, సంబంధిత వెల్ఫేర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు,పిల్లలతో స్వయంగా మాట్లాడుతూ సబ్జెక్టుల వారిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు, పట్టుదలకు చదివి మంచి ఫలితాలు సాధించాలని వారికి సూచించారు, భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు పాటిస్తూ భోజనం సిద్ధం చేయాలన్నారు, వసతి గృహాల పరిసరాలలో సానిటేషన్ చేస్తూ పరిశుభ్రముగా ఉంచుకోవాలని సూచించారు, కలెక్టర్ వెంట తహసిల్దార్ శ్వేత, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వీరస్వామి, సంబంధిత సిబ్బంది ఉన్నారు.

## చెన్నారావుపేటలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**తొలి అక్షరం/చెన్నారావుపేట ఫిబ్రవరి 17:** బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని,బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ధ్వర్యంలో కేక్ కట్ చేసి కేసీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. అనంతరం ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు బాల్నే వెంకన్న మాజీ జెడ్పిటిసి బానోత్ పత్తి నాయక్ క్లస్టర్ ఇంచార్జ్ కంది కృష్ణ చైతన్య.మాజీ కో ఆప్షన్ మెంబర్ రఫీ.మండల కో ఆప్షన్ మెంబర్ గఫర్.మాజీ సర్పంచ్లు కుండే మల్లయ్య.అనుముల కుమారస్వామి, మురహరి రవి.నమిడ్ల సురేష్,గ్రామ పార్టీ అధ్యక్షులు సాంబయ్య.జున్నుతుల మహేందర్ రెడ్డి. జయరాం.కుసుమ నరేందర్.నర్మెట్ట సాంబయ్య.సాదు నర్సింగరావు.మునుకుల సాంబయ్య. మూడు రమేష్.బోడ మురళి నాయక్. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది..



# ఎన్.ఎఫ్.హెచ్.సి.ఫౌండేషన్-మిషన్ విద్య విజ్ఞాన్ సేవ-ఆరోగ్య అవగాహనా, కెరీర్ గైడెన్స్,ప్రేరణ సదస్సు

- ఆటంకాలు ఎన్ని ఎదురైనా గమ్యాన్ని కచ్చితంగా చేరాలి
- డాక్టర్ శంకర్ (ఎం.డి,ఎం.బి.బి.ఎస్)



**తొలిఅక్షరం/ఫిబ్రవరి 17 (నర్సంపేట):** నర్సంపేటనియోజక వర్గం లోని అశోక్ నగర్ కస్తూర్బా గాంధీ బాలికా విద్యాల యం లో నేషన్స్ ఫస్ట్,హ్యూమన్ చైన్ (ఎన్.ఎఫ్.హెచ్.సి.)ఫౌండేషన్ సంస్థ మిషన్ విద్య విజ్ఞాన్ సేవలో భాగంగా ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ శంకర్ ఆరోగ్యం పై,కెరీర్ గైడెన్స్,ప్రేరణ సదస్సు నిర్వహించి,పదవతరగతి, పాలిటెక్నిక్, జూనియర్ కాలేజీ ఎంట్రన్స్ పరీక్షల స్టడీ మెటీరియల్స్,స్వామి వివేకానంద,పెన్స్, అబ్దుల్ కలాం,వివిధ పుస్తకాలు విద్యార్థు లకు అలాగే పాఠశాల లైబ్రరీ కి ఉచితంగా పంపిణి చేసారు అని స్పెషల్ ఆఫీసర్ పి.మేనక తెలియజేసారు.ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ శంకర్ (జనరల్ ఫిజిషియన్,ఎమ్.డి.,ఎమ్.బి.బి.ఎస్) ఆరోగ్యం పై అవగాహనా,రోజువారీ వ్యాయాయం,మంచి అలవాట్లు గూర్చి వివరిస్తూ,ఉపాధ్యాయులు మరియు తల్లితండ్రులు ఎప్పుడు గౌరవించాలని, జీవితంలో ఎన్ని ఆటంకా లు వచ్చిన గమ్యాన్ని చేరేలా నిరంతరం ప్రయత్నం చేయాలని,ఐఐటి,నీట్,వివిధ పరీక్షల అవగాహనా చేసుకొని,పోటీ ప్రపంచానికి ధీటుగా ప్రణాళిక చేసుకోవాలని అన్నారు. స్పెషల్ఆఫీసర్. పి.మేనకమాట్లాడుతూ... ఫౌండే షన్,సేవలను కొనియా డుతూ.. విద్యార్థి నులు మంచి భవిష్యత్ కోసం కొన్ని సూచనలు చేసారు.ఈ కార్యక్రమం లో విద్యాల యం స్పెషల్ ఆఫీసర్ పి.మేనక,ఉపాధ్యాయ బృందం,సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు ప్రజలను జాగృతం చేసిన జననేత

- దశాబ్దాల కలను సాకారం చేసిన జాతిపిత కేసీఆర్
- పట్టణ ముఖ్యకూడలి వరకు భారీ ర్యాలీ
- మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు





**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి17:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రజలను జాగృతం చేసిన జననేత, దశాబ్దాల కలను సాకారం చేసిన జాతిపిత కేసీఆర్ అని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్ అన్నారు. షాద్ నగర్ పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేకును కట్ చేశారు. అనంతరం ఒక ముఖ్యకూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించి ముఖ్య కూడలిలోని డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం కేక్ కట్ చేశారు. భారీ బాణాసంచాను కాల్చారు. అదే విధంగా ప్రభుత్వ దవాఖానాలో రోగులకు పాలు,బ్రెడ్లను పంపిణీ చేశారు. పట్టణంలోని ప్రతిభ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. కొత్తూరు మున్సిపాలిటీలో నిర్వహించిన బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. పదేండ్ల బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్ ది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వంకాయల నారాయణ రెడ్డి, వై. రవీందర్ యాదవ్, కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, సహకార సంఘం రాష్ట్ర మాజీ చైర్మన్ రాజ వరప్రసాద్, జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మున్సిపల్ మాజీ చైర్మన్ కొందూటి నరేందర్, లక్ష్మీనారాయణ గౌడ్, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు హాజరయ్యారు.

# షాద్ నగర్ నియోజకవర్గానికి విచ్చేసిన పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణకు సన్మానం

**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి17:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ నియోజకవర్గానికి విచ్చేసిన పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డీకే అరుణను స్థానిక నేతలు, కార్యకర్తలు, ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ, "తెలంగాణ అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తాను. షాద్ నగర్ ప్రజలకు అందుబాటులో ఉంటాను" కేవలం ఎన్నికలప్పుడు మాత్రమే పార్టీలు కొట్లాటలు తర్వాత ప్రజలు బాగు కోసం అందరం సామరస్యం తో పని చెయ్యాలని అని వారు అన్నారు. నేను నా పార్లమెంట్ పరిధిలో అందరూ ఎమ్మెల్యేలకు సానుకూలంగా స్పందిస్తానని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అనేకమంది ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొని సభను విజయవంతం చేశారు.



# ఆరుగ్యారంటీలను పూర్తి స్థాయిలోఅమలు పరచాలి..

- సిపిఎం కార్యదర్శి ఇసంపల్లి సైదులు..



**తొలిఅక్షరం/నెల్లికుదురు.ఫిబ్రవరి 17:** ఆరుగ్యారెంటీలను ప్రభుత్వం పూర్తి స్థాయిలో అమలుపరచాలని సిపిఎం కార్యదర్శి ఇసంపల్లి సైదులు డిమాండ్ చేశారు. సోమవారం నెల్లికుదురు మండల కేంద్రంలో స్థానిక విశ్రాంతి భవనంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం పూర్తిస్థాయిలో అమలు చేయకుండా నామమత్రపు పథకాలను అమలు చేస్తూ పూర్తిగా పేదరికంలో మగ్గుతున్న పేదలకు న్యాయం చేయడం లేదనివిమర్శించారు. ప్రతి మహిళకు సంవత్సరానికి 12,000 రూపాయలు ఇస్తానని చెప్పిన ప్రభుత్వం గతంలో జరిగిన గ్రామ సభలలో అర్హత లేని పేర్లను ప్రకటించి రేషన్ కార్డు లేని వారికి తక్షణమే కార్డులు అందించాలని. ఎన్నికల ముందు ఇచ్చిన కల్యాణ లక్ష్మి తో భాగంగా తులం బంగారం ఇస్తానని మాయమాటలు చెప్పడం తప్ప ఆచరణలో అమలు చేయడంలో ప్రభుత్వ పూర్తి విఫలమైందని అన్నారు.ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా వెళ్లినట్లయితే రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజల చేతులలో ఓటమి చవిచూడడం తద్య మన్నారు. లేనియెడల మహిళలను ప్రజల సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు పేరుమాండ్ల బాబు గౌడ్,భూక్యా బిచ్చానాయక్, లింగన్న, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ మీరు లేని రాష్ట్రం రావణ కాష్టం నూతన పాట విడుదల

- కేసీఆర్ పాలన లేని విదానంపై పాట రాయించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి
- పాటను విడుదల చేసిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు
- పాట విడుదల కార్యక్రమంలో మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్,ఎమ్మెల్సీ నాగర కుంట నవీన్ రెడ్డి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్




**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి17:** తెలంగాణ రాష్ట్ర సాధకుడు, పోరాట ఉద్యమ నాయకుడు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం సందర్భంగా హైదరాబాద్ లోని భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో కెసిఆర్ రాష్ట్రంలో లేని పరిపాలనలో జరుగుతున్న విధానంపై ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి నూతనంగా రాయించిన కేసిఆర్ మీరు లేని రాష్ట్రం రావణ కాష్టం అనే పాటను బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు విడుదల చేశారు. పాట విడుదల కార్యక్రమంలో మాజీ మంత్రి సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్, ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్,పాల్గొన్నారు.ఈ కార్యక్రమం షాద్ నగర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బుచ్చిగూడ వెంకట్ రెడ్డి, కొందుర్గు జడ్పి టిసి తనయుడు రామక్రిష్ణ మాదేవ్ పూర్ రవిందర్ రెడ్డి, శివాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సీఎం కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు



**తొలి అక్షరం/నెక్కొండ, ఫిబ్రవరి 17:** వరంగల్ జిల్లా నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు సంగని సూరయ్య ఆధ్వర్యంలో నెక్కొండ మండల కేంద్రం లో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. పుట్టినరోజు సందర్భంగా వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా నెక్కొండ తెలంగాణ తల్లి సెంటర్ లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో లో మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమం లో పి ఎ సి ఎస్ చైర్మన్ మారం రాము, మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్, లాయర్ కొమ్ము రమేష్ యాదవ్, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య, మాజీ వైస్ ఎంపీపీ ధోనికేనా సారంగాపాణి,మాజీ వైస్



ఎంపీపీ కర్పూరపు శ్రీనివాస్,నాయకులు కారింగుల సురేష్ గౌడ్,పట్టణ అధ్యక్షులు కొణిజెటి బిక్షపతి,ఈదునూరి యాకన్నా,రామాలయ కమిటీ మాజీ చైర్మన్ పొడిశెట్టి సత్యం,మాజీ సర్పంచ్ లు మాదాసు అనంతలక్ష్మి రవి,సురేందర్, పట్టణ మాజీ ఉప సర్పంచ్ వీరభద్రం,తోట సాంబయ్య,దాసరి శ్రీనివాస్,వాగ్య నాయక్,కృష్ణ రావు,లింగ్య,ఈదునూరి వెంకన్న,సోషల్ మీడియా ఇంచార్జ్ మాతంగి రాజు,ఖలీల్ యువ,సిరిపోతుల సురేష్,చార్ల సుధీర్ రెడ్డి,ముద్దం శ్రీను,రేగుల అశోక్, విజేందర్,శ్రీనాథ్,కిషన్ రెడ్డి,కొయ్యడ శ్రీను,లాక్కుల సంతోష్, జిల్లా ప్రేమ్,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# నాటు సారా తరలిస్తున్న ద్విచక్ర వాహనం పట్టివేత

**తొలి అక్షరం/నెక్కొండ, ఫిబ్రవరి 17:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలో నాటు సారా నిర్మూలనకై నిర్వహిస్తున్న దాడులలో భాగంగా కొందరు వ్యక్తులు బెల్లం మరియు పటికను రవాణా చేస్తున్నారని,ఖచ్చితమైన సమాచారం మేరకు చంద్రుగొండ గ్రామ శివారు లో తెల్లవారుజామున వాహన తనిఖీలను చేపట్టగా చెన్నారావుపేట మండలం అడ్డబాట తండా కు చెందిన భూక్య కీమ్య హేమ్లు అనే వ్యక్తి మహారాష్ట్రలోని నాందేడ్ ప్రాంతం నుంచి అక్రమంగా రైలులో బెల్లం మరియు పటికను తీసుకొని వచ్చి రాత్రిపూట రైలు చైన్ లాగి గేట్పల్లి తండా సమీపంలో రైలు నుండి బెల్లం మరియు పటిక బస్తాలను దింపుకొని తన ద్విచక్ర వాహనం పైన తన గ్రామానికి తరలిస్తుండగా పట్టుకోవడం జరిగింది. ఈ దాడిలో 70 కేజీల నల్ల బెల్లం మరియు 20 కేజీల పటిక మరియు అతడు ద్విచక్ర వాహనం మొబైల్ ఫోను స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేయడం జరిగింది. ఈ దాడులలో ఎక్సైజ్ సిఐ నరేష్ రెడ్డి కానిస్టేబుల్స్ నాగరాజు, రంజిత్, దిలీప్ పాల్గొన్నారు.

# డీ జే ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రంథాలయం ప్రారంభం






**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 17:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని బొల్లి కొండ గ్రామంలో డీజే ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రంథాలయం ను ఆ ఫౌండేషన్ డాక్టర్ అనంత లక్ష్మి ముఖ్య అతిథి గా వచ్చి, తెలంగాణా ఇంచార్జ్ కవితా రెడ్డి,ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు, యువకులు గ్రామ ప్రజలు తమ నైపుణ్య లను మెరుగుపరుచుకునే ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యు లు సాంబయ్య, అశోక్, సామాజిక కార్యకర్త రమేష్ నాయక్, రాములు, యూత్ అధ్యక్షులు బాణోత్ సంతోష్, , రమేష్, , బాబర్, నాటా, గోపి, యాకు, సురేష్, పవన్ కల్యాణ్, రాంచం ద్రు,గ్రామ సిబ్బంది,పాఠశాలవిద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్లతో హుజురాబాద్‌లో ప్రచారం

**తొలి అక్షరం/హుజురాబాద్:** హుజురాబాద్ నియోజకవర్గం లో భారతీయ జనతా పార్టీ బలపరిచిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజి రెడ్డి కూతురు సుచిత్ర పలు కాలేజీ, స్కూల్ లలో టీచర్స్, గ్రాడ్యువెట్లతో హుజురాబాద్ లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్సీ ఇంచార్జ్ విజయ్ కుమార్, జగన్, పల్లపు రవి, గర్రెపల్లి నిరూపమారాని, ఇటుకల సరూప, ఆకుల పోశయ్య, ఉడుగుల మహేందర్, పొనగంటి రవికుమార్, మోడెం రాజు, బొజ్జ శరత్, తదితరులు పాల్గొన్నారు.



# ఇస్లాపురంలో ఆశ్రమ ఉన్నంత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్




**తొలి అక్షరం/బయ్యారం ఫిబ్రవరి 17:** మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండల కేంద్రంలో సోమవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, బయ్యారం మండలం ఇస్లాపురం లోని ఆశ్రమ ఉన్నత పాఠశాల (వసతి గృహం)ను ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా ఆయన వసతి గృహంలోని కిచెన్ షెడ్, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్, స్టడీ రూమ్, టాయిలెట్స్, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు,స్టడీ అవర్ లో ఉన్న పిల్లలతో మాట్లాడారు,పిల్లల ఆరోగ్యం పై వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు,మెనూ ప్రకారం పక్కాగా అమలు చేయాలని నాణ్యమైన ఆహార పదార్థాలను వెంట వెంటనే తయారుచేసి అందించాలన్నారు, ప్రతి సబ్జెక్టుల వారిగా ప్రత్యేక శ్రద్ధ వహించి పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్య బోధనలు అందించాలన్నారు, పిల్లలకు షెడ్యూల్ ప్రకారము వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు, వారి యొక్క వ్యక్తిగత వివరాలు, ఆరోగ్య విద్య విషయాలపై ప్రతినిత్యం గమనిస్తూ ఉండాలన్నారు,భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు పాటిస్తూ భోజనం సిద్ధం చేయాలన్నారు, వసతి గృహాల పరిసరాలలో సానిటేషన్ చేస్తూ పరిశుభ్రముగా ఉంచుకోవాలని సూచించారు, కలెక్టర్ వెంట సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు

# సహకార కేంద్ర బ్యాంక్ సేవలను రైతులు వినియోగించుకోవాలి..

● రైతు అవగాహన సదస్సులో బ్యాంక్ మేనేజర్ కిషన్ పిలుపు..



**తొలి అక్షరం/పాపన్నపేట, ఫిబ్రవరి 17:** జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో రైతులకు అన్ని రకాల రుణ సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆ బ్యాంక్ మేనేజర్ కిషన్ వెల్లడించారు. ఈ మేరకు సోమవారం మండల పరిధిలోని చికోడ్ గ్రామంలో రైతులకు, బ్యాంక్ కస్టమర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ తమ బ్యాంక్ లో పౌల్ట్రీ, డైరీ ,షిప్, రైతు నేస్తం, హౌసింగ్, విద్య ల్యాండ్ డెవలప్మెంట్ తదితర పథకాలకు రుణాలు అందజేస్తామని వెల్లడించారు. డిసిసిబి బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేస్తే అన్ని బ్యాంకుల కన్నా వడ్డీ అధికంగా ఉంటుందని అన్నారు. అంతేకాకుండా ఫోన్ పే, గూగుల్ పే, ఏటీఎం సౌకర్యాలు సైతం కల్పించినట్లు ఆయన వివరించారు. బంగారు ఆభరణాలకు తక్కువడ్డీకి గోల్డ్ లోన్ సౌకర్యం కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుధీర్ చంద్ర దేశ్ పాండే, మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి, కొండల్ రెడ్డి తో పాటు రైతుల పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# బీటెక్ పట్టభద్రులకు "బీఎఫ్ఎస్ఐ - స్కిల్లింగ్" కోర్సు...

● జీసీసీలలో తెలంగాణ యువతకు ఉద్యోగాలు దక్కేలా చొరవ...

● రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్ బాబు



**తొలి అక్షరం/హైదరాబాద్:** గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల(జీసీసీ)లో తెలంగాణ యువతకు ఉపాధి అవకాశాలు దక్కేలా ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్ బాబు ఓ ప్రకటనలో తెలిపారు అనుకూలమైన వాతావరణం ఉండటంతో హైదరాబాద్ జీసీసీలకు హబ్ గా మారుతోందన్నారు. ప్రస్తుతం నగరంలో 355 జీసీసీలుండగా, 3 లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారన్నారు. ప్రముఖ దిగ్గజ కంపెనీలు కొత్తగా తమ జీసీసీలను ఇక్కడ ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. ముఖ్యంగా బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్(బీఎఫ్ఎస్ఐ) రంగంలో ఏర్పాటవుతున్న జీసీసీల సంఖ్య పెరుగుతుందన్నారు. బీఎఫ్ఎస్ఐ కన్సార్షియం, ఎక్విప్ సహకారంతో స్కిల్ యూనివర్సిటీ ద్వారా బీఎఫ్ఎస్ఐ జీసీసీలకు అవసరమైన నైపుణ్యమున్న మానవ వనరులుగా తెలంగాణ యువతను తీర్చి దిద్దాలని సంకల్పించామన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా బీఎఫ్ఎస్ఐ – స్కిల్లింగ్ పేరిట ప్రత్యేక ప్రోగ్రాం ను ప్రారంభించినట్లుగా చెప్పారు. బీటెక్ పట్టభద్రులకు నాలుగు నెలల పాటు బ్యాంకింగ్ ఆపరేషన్స్, ఫైనాన్షియల్ మార్కెట్స్, ఇన్సూరెన్స్, ఇన్వెస్ట్ మెంట్ బ్యాంకింగ్, సాఫ్ట్ వేర్, ప్రోగ్రామింగ్, అప్లికేషన్ అండ్ డేటాబేస్, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్, సాఫ్ట్ స్కిల్స్ తదితర అంశాలపై తర్ఫీదునిస్తామన్నారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన అభ్యర్థులకు ప్లేస్ మెంట్స్ పొందేలా సహకరిస్తామన్నారు. ఈ కోర్సు కోసం ప్రత్యేకంగా ఎలాంటి ఛార్జీలు వసూలు చేయమని, కేవలం సర్టిఫికేట్, ఇతర అడ్మినిస్ట్రేటివ్ అవసరాలకు ఒక్కసారి రూ.5వేలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ కోర్సులో శిక్షణ పొందేందుకు అర్హులైన అభ్యర్థులను ప్రత్యేక పరీక్షను నిర్వహించి ఎంపిక చేస్తామన్నారు. ఈ దఫా కోర్సుకు 1320 మంది బీటెక్ పట్టభద్రులు రిజిస్టర్ చేసుకున్నారన్నారు. వీరందరికి ఆదివారం గచ్చిబౌలీలోని ఇంజినీరింగ్ స్టాఫ్ ఆఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా(ఈఎస్ఐసీ) ప్రాంగణంలో పరీక్షను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు కొత్త కోర్సులను ప్రవేశపెడుతున్నామన్నారు. ఉద్యోగాలు కోసం ప్రయత్నిస్తున్న పట్టభద్రులు స్కిల్స్ యూనివర్సిటీ వెబ్ సైట్(yisu.in)ను తరచూ సందర్శించాలని కోరారు.

# జిల్లావ్యాప్తంగా పిల్లలకు కంటి పరీక్షలు నిర్వహిస్తాం: ఆరోగ్య శాఖ అధికారులు



**తొలి అక్షరం/ మహబూబాద్ ఫిబ్రవరి 17 :** మహబూబాబాద్,జిల్లా కేంద్రంలో ఈరోజు జరిగిన కార్యక్రమంలో కమిషనర్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్స్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు తో కలిసి గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లోని కంటి పరీక్షల కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ, గతంలో కంటి పరీక్షలు చేసిన స్కూల్ చిల్డ్రన్స్, జిల్లాలో 970 మందిని గుర్తించి, తిరిగి మరల పరీక్షలు నిర్వహించి, వారిలో ఎవరికైనా సమస్యలు ఉంటే వాటిని గుర్తించి, అవసరమైన కంటి అద్దాలు ఇవ్వడం కోసం జిల్లాలో రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమంలో వైద్యాధికారులచే, పిల్లలందరినీ పరీక్షించి, కంటి చూపు ప్రాబ్లం ఉన్న వారిని అందరిని 102 వాహనంలో, ఆర్ బి ఎస్ కే వాహనంలో ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో నిపుణులైన నేత్ర వైద్య నిపుణులచే కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన అద్దాలు అందచేయబడతాయని, అదేవిధంగా ఇంకా ఎక్కువ ప్రాబ్లం ఉన్న చే, శస్త్ర చికిత్సలు అవసరం వారికి వరంగల్ రీజినల్ ఐ హాస్పిటల్ గాని , హైదరాబాద్ సరోజినీ దేవి హాస్పిటల్ గానీ రెఫర్ చేయడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా ఈ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు,వైద్యాధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ వెంకట్ రాములు, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ వెంకట్ లకావత్, డాక్టర్ శ్రీ కుమార్ డాక్టర్ శ్రీధర్, డాక్టర్ రానా ప్రతాప్, డాక్టర్ హర్షవర్ధన్ ఆర్ ఎం, జిల్లాలోని ఆప్తాలమిక్ ఆఫీసర్స్ సుబ్బలక్ష్మి బాలాజీ,కృష్ణ, రామకృష్ణ సబ్ యూనిట్ ఆఫీసర్,జోష్ణ, రాజ్ కుమార్, డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

# కెసిఆర్ జన్మదిన వేడుకలు

● గ్రామ పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి



**తొలిఅక్షరం నరసింహుల పేట ఫిబ్రవరి 17:** మండల కేంద్రంలోని పెద్ద నాగారం గ్రామంలోజరిగిన తెలంగాణ జాతిపిత కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన గ్రామ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా కేసీఆర్ అభిమానులు నాయకులు ప్రతి ఒక్కరు మూడు మొక్కలు నాటి కెసిఆర్ కి శుభాకాంక్షలు తెలిపారుతెలంగాణ అభివృద్ధి కెసిఆర్ వల్లనే సాధ్యమని మరి ఎవరి వల్ల కూడా బంగారు తెలంగాణ సాధ్యపడదని తెలియజేశారుబిఆర్ఎస్ పార్టీ కుటుంబాలకు మళ్లీ కెసిఆర్ పాలన వస్తేనే ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని అన్న రు ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన విషయం ప్రజలందరూ చూస్తున్నారు అతి తొందరలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు స్వస్తి చెప్పి కేసీఆర్ ప్రభుత్వాన్ని గెలిపించుకుంటారని ఆయన అన్నారు రాబోయే సర్పంచ్ ఎలక్షన్లో టిఆర్ఎస్ ప్రభుత్వం సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిలు అధిక మెజార్టీతో గెలుపు ఖాయమని ఆయన అన్నారుఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షులు వీరస్వామి ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# బిజెపి నాయకులు హరిభూషణ్ కుమారుడి జన్మదినం సందర్భంగా అన్న వితరణ

● ఈరోజు ఆయన కుమారుడు మధ్య లేకపోవడం అత్యంత బాధాకరం

● ఏ తండ్రికి ఇలాంటి పరిస్థితి రాకూడదు - అందె బాబయ్య ● అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు అందె బాబయ్య ముదిరాజ్

**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి17:** షాద్ నగర్ బిజెపి పట్టణ అధ్యక్షులు హరి భూషణ్ కుమారుడి జన్మదినం సందర్భంగా కాలనీలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య అన్న వితరణ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు ఆయన మాట్లాడుతూ హరి భూషణ్ సేవా కార్యక్రమాలలో భాగంగా పదిమందికి సహాయపడాలని ఉద్దేశంతో పదిమందికి ఏదో చేయాలన్నా మంచితనంతో ముందుకు పోయే వ్యక్తి అని ఈ సేవా కార్యక్రమాలు సమాజానికి మంచి సందేశాన్ని ఇస్తాయని అన్నారు. ఈ అన్నవితరణ కార్యక్రమంలో హరి భూషణ్ కొడుకు లేకపోవటం చాలా బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు.అన్నదానం మన భారతీయ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైనదిగా భావించబడుతుంది. హరి భూషణ్ సేవా కార్యక్రమాలు నిస్వార్థంమైనవి బీద ప్రజలకు చేయూతని వ్వాలనే అయన తపన నిజంగా ప్రశంసించదగినది అని అన్నారు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో బిజెపి నాయకులు కార్యకర్తలు,ప్రజలు, కుటుంబ సభ్యులు, స్నేహితులు భాగస్వాములయ్యారు.






# శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి నిత్యకళ్యాణం

**తొలి అక్షరం/మఠంపల్లి:** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి మహాక్షేత్రం నందు సోమవారం శ్రీ స్వామి వారికి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు అద్దేపల్లి లక్ష్మణాచార్యులు, ఫణిభూషణ మంగాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి వార్లచే శాస్త్రోతముగా నిర్వహించ బడినది. ఈ కల్యాణంలో పాల్గొన్న దంపతులు నోముల వెంకట సుబ్బారావు నాగేశ్వరి దంపతులు అను వారలు పాల్గొన్నారు.

# శ్రీరామ సేన జాతీయ అధ్యక్షుడు ప్రమోద్ ముర్తలిక్‌కు రమణారావు శుభాకాంక్షలు



**హైదరాబాద్, ఫిబ్రవరి 17 (తొలి అక్షరం) :** ఇటీవల కర్ణాటక రాష్ట్రంలోని బెల్గోవ్‌లోని బెల్గాం క్లబ్‌లో అన్నా సాహెబ్ పాటిల్ కుమారుడు శివం గౌడ వివాహం కోమల్‌తో జరిగిన సందర్భంగా శ్రీరామ సేన జాతీయ అధ్యక్షుడు ప్రమోద్ ముర్తలిక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ కేవీ రమణారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తనతో పాటు ఉదయ్ కుమార్, శంకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, లింగం, రవి, జయ తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినట్లు లయన్ డాక్టర్ కేవీ రమణారావు పేర్కొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి పుట్టినరోజు వేడుక

- పాల్గొన్న మాజీ మేయర్ అజయ్ యాదవ్, కొత్త కిషోర్ గౌడ్, భూక్యా సుమన్




**తొలి అక్షరం/మేడ్చల్ మల్కాజ్గిరి, ఫిబ్రవరి 17:** మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి జన్మదినం పురస్కరిం చుకొని వారి నివాసంలో జరిగిన జన్మదిన వేడుకల్లో బోడుప్పల్ నగరపాలక సంస్థ ప్రముఖులు తోటకూర అజయ్ యాదవ్, పోగుల నరసింహారెడ్డి, కొత్త కిషోర్ గౌడ్, భూక్య సుమన్, కొత్త చందర్ గౌడ్, చీరాల నరసింహ, రంగ బ్రహ్మన్న గౌడ్, జక్కా రాములు, రాపోలు ఉపేందర్, సునీల్, తదితరులు పాల్గొని శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# కొన్నేలో అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్

**తొలి అక్షరం/బచ్చన్నపేట పిబ్రవరి 17:** మండలంలోని కొన్నే గ్రామానికి చెందిన బడకోలు రమేష్ రెడ్డి అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని ఆ గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు కోడూరు శివకుమార్ గౌడ్ పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి అత్యక్రియల గాను ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఆర్థిక సాయం అందించినందుకు కోడూరు శివకుమార్ గౌడ్ ను గ్రామస్తులు అభినందించారు ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు ఉమ్మెంతల అనంతరెడ్డి, వంచ కిష్టారెడ్డి, పంచ లింగారెడ్డి, బడకోలు లింగారెడ్డి, ఉప్పల్ రెడ్డి, లింగాల శ్యాంసుందర్ రెడ్డి, మల్లారెడ్డి, మైపాల్ రెడ్డి, క్రాంతి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## రెడ్ చీరలో అదరగొడుతున్న దేత్తడి హారిక..



దేత్తడి హారిక.. ఈ చిన్నదాని గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. యూట్యూబ్ స్టార్ గా తెలుగు రాష్ట్రాల్లో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది ఈ ముద్దుగుమ్మ. తెలంగాణ యాసలో మాట్లాడుతూ.. యూట్యూబ్ లో అందరికీ ఇచ్చిపడేసే వీడియోలతో నెట్టింట బాగా పాపులర్ దేత్తడి హారిక. సోషల్ మీడియా ద్వారా వచ్చిన క్రేజ్ తో ఈ చిన్నది బిగ్ బాస్ గేమ్ షోలో అవకాశం అందుకుంది. నాగార్జున హోస్ట్ గా చేసిన బిగ్ బాస్ సీజన్ 4లో కంటెస్టెంట్ గా పాల్గొంది. హౌజ్‌లో తనదైన అల్లరి పనులతో టాప్ 5లో నిలిచి అందరి దృష్టిని ఆకర్షించింది. తాజాగా తన ఇంస్టాగ్రామ్ అకౌంటులో కొన్ని ఫొటోస్ షేర్ చేసింది ఈ భామ. 9 సెప్టెంబర్ 1997న తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ఓ హిందూ కుటుంబంలో జన్మించింది అందాల తార అలేఖ్య హారిక. ఈ బ్యూటీకి వంశీ కార్తీక్ అనే ఒక సోదరుడు కూడా ఉన్నాడు. సోషల్ మీడియాలో ఈ చిన్నదాన్ని ఫాలో అయ్యేవారి సంఖ్య ఎక్కువే.. హైదరాబాద్ లోని ఓ పాఠశాలలో స్కూలింగ్ విద్య పూర్తిచేసింది. మెహదీపట్నంలో ఉన్నసెయింట్ ఆన్స్ కళాశాల నుంచి బ్యాచలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ నుంచి డిగ్రీ పట్టా పొందింది ఈ వయ్యారి భామ. అలేఖ్యకు చిన్నప్పటి నుంచి డ్యాన్స్‌పై మక్కువ ఎక్కువ. చిన్నప్పటి నుంచి కొరియోగ్రాఫర్ కావాలని కోరిక. 2015లో ఆమె హైదరాబాద్‌లోని అమెజాన్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో ఎగ్జిక్యూటివ్‌గా చేరారు. అలేఖ్య దాదాపు మూడు సంవత్సరాలు అక్కడ పని చేసింది. ఆతర్వాత సోషల్ మీడియాలో పాపులర్ అయ్యింది. కొన్ని సినిమాల్లోనూ నటించింది. అలాగే ప్రైవేట్ ఆల్బమ్స్ లోనూ నటించింది దేత్తడి హారిక.

## రెండో సినిమా పాన్ ఇండియా హీరోతో దూసుకెళ్తున్న ప్రీతి ముకుందన్



టాలీవుడ్ ను కొత్త అందాలు పలకరిస్తున్నాయి. అలా టాలీవుడ్‌కు పరిచయమైన భామే ప్రీతి ముకుందన్. ఈ చిన్నది ఇటీవలే టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు పాన్ ఇండియా సినిమాలో నటిస్తుంది. ఇప్పుడు కన్నప్ప సినిమాతో మరోసారి ప్రేక్షకులను కవ్వించనుంది ప్రీతి ముకుందన్మంచు విష్ణు హీరోగా నటిస్తున్న కన్నప్ప సినిమా పాన్ ఇండియా మూవీగా ప్రేక్షకుల ముందుకు రానుంది. మొన్నామధ్య కన్నప్ప సినిమాలో నెమలి పాత్రలో ప్రీతి ముకుందన్ నటిస్తుందని అనౌన్స్ చేస్తూ ఓ అందమైన పోస్టర్ వదిలారు. ప్రీతి ముకుందన్ టీవీ షోలో నృత్య ప్రదర్శనలలో తన కెరీర్ ను ప్రారంభించింది. ప్రీతి ముకుందన్ మొదటి మ్యూజిక్ ఆల్బమ్ 'ముత్తు ము2' యూట్యూబ్ లో 4.2 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి పేరొందినది. ఆతర్వాత ఈ చిన్నదానికి సినిమా ఆఫర్స్ వచ్చాయి. శ్రీవిష్ణు సరసన 'ఓం భీమ్ బుష్' సినిమాతో హీరోయిన్ గా మారింది.'ఓం భీమ్ బుష్' చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఈ సినిమాలో ప్రీతి ముకుందన్ అందంతో పాటు అభినయంతోనూ ఆకట్టుకుంది. ఇక ఇప్పుడు కన్నప్ప సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. సోషల్ మీడియాలో అందాల ఆరబోతతో కుర్రాళ్లకు నిద్రపట్టకుండా చేస్తుంది ఈ చిన్నది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోలు చుస్తే నోరెళ్లబెట్టాల్సిందే.. ఈ ఫొటోలకు కుర్రాళ్ళు రొమాంటిక్ కామెంట్స్ చేస్తున్నారు.

## ఆ హీరో తెగ ఇబ్బంది పెట్టేవాడు : శ్వేతబసు

మొదటి సినిమాతోనే కుర్రకారును హృదయాల్లో ప్రత్యేక క్రేజ్ తెచ్చుకుంది. కొన్నేళ్లుగా ఆమె తెలుగు సినిమాకు దూరంగా ఉంటోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె తన కెరీర్ గురించి మాట్లాడారు. ఒక తెలుగు సినిమా సెట్‌లో దారుణంగా అవమానించారని అన్నారు. ఆ సెట్‌లో ప్రతిఒక్కరూ శరీరాకృతి విషయంలో ఎంతగానె ఎగతాళి చేశారని చెప్పారు. ఆ మాటలు ఎంతగానో బాధించాయని ఆవేదన వ్యక్తం చేశారు. "నటిగా నేను సంతృప్తిగానే ఉన్నా. నాకు నచ్చిన సినిమాలు చేశాను. ప్రస్తుతం టెలివిజన్ ఇండస్ట్రీలో రాణిస్తున్నాను. కెరీర్ పరంగా ఇబ్బందిపడిన సందర్భాలు కొన్ని ఉన్నాయి. ముఖ్యంగా ఒక తెలుగు సినిమా సెట్‌లో చాలా ఇబ్బందిపడ్డా. హీరోతో పోలిస్తే నేను ఎత్తు తక్కువగా ఉన్నానని సెట్‌లో ఉన్న ప్రతిఒక్కరూ నన్ను ఎగతాళి చ్టేసవారు. హీరో ఆరడుగులు ఉంటే ఈవిడేమో 5 అడుగులు ఉందని కామెంట్ చేసేవారు. ఇక, హీరోతో వచ్చిన సమస్య మరో స్థాయిలో ఉండేది. అతను ప్రతి సన్నివేశాన్ని మార్చేస్తుండేవాడు. గందరగోళానికి గురి చేసేవాడు. రీటేక్స్ ఎక్కువగా తీసుకునేవాడు. నిజం చెప్పాలంటే నాక్కూడా తెలుగు సరిగ్గా రాదు. కానీ, నేను ఏదో ఒకరకంగా డైలాగ్స్ నేర్చుకొని షూట్‌లో నడిపించేదాన్ని. అతను మాత్రం అలా కాదు. మాతృభాష తెలుగే అయినప్పటికీ అతనికి భాషపై పట్టు లేదు కానీ, నన్ను మాత్రం నా కంట్రోల్‌లో లేని నా ఎత్తు గురించి కామెంట్ చేసేవాడు. ఎత్తు అనేది వారసత్వంగా వస్తుంది కదా. దానికి నేనేం చేసేది. నాకు తెలిసి నేను అంత బాధపడిన సెట్ ఏదైనా ఉందంటే అదే" అని శ్వేతా బసు అన్నారు. 11 ఏళ్ల వయసులోనే నటిగా కెరీర్ ప్రారంభించింది శ్వేతా బసు ప్రసాద్. 'మక్డి' అనే సినిమా ఆమె నటించిన తొలి చిత్రం. 2008లో తెరకెక్కిన 'కొత్తబంగారు లోకం'తో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చారు. ఆ సినిమా విజయం తర్వాత 'రైడ్', 'కాస్కో', 'కళవర్ కింగ్', 'ప్రియుడు', 'జీనియస్' వంటి చిత్రాల్లో యాక్ట్ చేశారు. 2018లో విడుదలైన 'విజేత' తర్వాత ఆమె తెలుగు సినిమాల్లో యాక్ట్ చేయలేదు. వెబ్‌సిరీస్‌లు,సీరియళ్లుచేస్తూబిజీగా ఉంది. అప్పుడప్పుడు దర్శకత్వ శాఖలోనూ పని చేస్తుంటుంది.





## ఆ రోజు కోసం ఎదురుచూస్తున్నా : సాయిపల్లవి

ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన మనసులోని కోరికను బయటపెట్టేసింది సహజనటి సాయిపల్లవి. ఆమెకు జాతీయ అవార్డు అందుకోవాలని ఎంతో ఆశగా ఉందట. దానికి బలమైన కారణం కూడా ఉందట. ఆ విషయం గురించి ఆమె మాట్లాడుతూ 'పెళ్లప్పుడు కట్టుకోమని మా మామ్మ నాకు ఓ చీర ఇచ్చింది. అప్పుడు నాకు 21ఏళ్లు. అప్పటికింకా నేను సినిమాల్లోకి ఎంట్రీ ఇవ్వలేదు. అసలు ఆ ఆలోచనే లేదు. పెళ్లి చేసుకునేటప్పుడు కట్టుకుందామని ఆ చీర దాచుకున్నాను. కొనేళ్లకు అనుకోకుండా 'ప్రేమమ్'తో నటిని అయ్యాను. 'ఫిదా'తో మంచి పేరొచ్చింది. ఏదో ఒక రోజు తప్పకుండా ఒక ప్రతిష్టాత్మక అవార్డు కూడా అందుకుంటాననే నమ్మకం వచ్చింది. అందుకే.. జాతీయ అవార్డు అనేది నిజంగా నాకొస్తే.. అప్పుడు మా మామ్మ ఇచ్చిన చీర కట్టుకొని ఆ అవార్డు అందుకోవాలి అని నిశ్చయించుకున్నా. నిజంగా అవార్డు వచ్చినా, రాకపోయినా.. ఆ చీర ధరించే వరకూ ఆ ఒత్తిడి మాత్రం నన్ను వదలదు.' అంటూ చెప్పుకొచ్చింది సాయిపల్లవి. నిజానిక్కూడా ఈ దఫా సాయిపల్లవికి నేషనల్ అవార్డు పక్కా అని పలువురి అభిప్రాయం. 'అమరన్'లోని ఆమె నటనకు తప్పకుండా అవార్డు వస్తుందని చాలామంది నమ్ముతున్నారు. అదే జరిగితే సాయిపల్లవి ఒత్తిడీ తీరుతుంది. అభిమానుల ఆకాంక్షా నెరవేరుతుంది.

## మరో ఘనతను దక్కించుకున్న అలియాభట్

బాలీవుడ్ క్యూట్ బ్యూటీ అలియాభట్‌కు మరో ఘనత సాధించింది. ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రతిభావంతమైన హీరోయిన్ల జాబితాలో రెండో స్థానంలో నిలిచారు. ఇన్‌ఫ్లుయెన్సర్ మార్కెటింగ్ ప్లాట్‌ఫామ్ హైప్ ఆడిటర్ తాజాగా విడుదల చేసిన నివేదికలో అలియా సెకెండ్ ప్లేస్ సొంతం చేసుకుంది. జెన్నిఫర్ లోపెజ్ వంటి అంతర్జాతీయ నాయికలను వెనక్కినెట్టి అలియా టాప్‌లో ఉండడం ప్రత్యేకత సంతరించుకుంది. ఈ సందర్భంగా అభిమానులు ఆమెను విష్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో అలియాకు ఉన్న ఫాలోయింగ్ గురించి తెలిసిందే! ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమెను 8 కోట్ల మందికి పైగా ఫాలో అవుతున్నారు. ఎప్పుడూ తన సినిమా, వ్యక్తిగత విశేషాలను అలియా ఫ్యాన్స్‌తో పంచుకుంటుంటారు. ఫొటోషూట్‌లతో ఆకట్టుకుంటారు. గతేడాది కూడా టైమ్స్ మ్యాగజైన్ విడుదల చేసిన '100 మోస్ట్ ఇన్‌ఫ్లూయెన్షియల్ పీపుల్ ఆఫ్ 2024' జాబితాలోనూ చోటు దక్కించుకుంది అలియా. గత ఏడాది ఆమె 'జిగ్రా'తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఆ చిత్రం మిశ్రమ ఫలితాలకు పరిమితమైంది. తాజాగా అలియాకు సంబంధించిన వార్తలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ప్రభాస్, హనురాఘవపూడి కాంబినేషన్‌లో రానున్న ఫౌజీ సినిమాలో అలియా యువరాణి పాత్రలో కనిపించనున్నట్లు టాక్ నడుస్తోంది. నాగ్ అశ్విన్ సినిమాలోనూ ఆమె నటించనున్నట్లు వారలు వస్తున్నాయి. ఈ వార్తలో ఎంత వరకు నిజం ఉంది అనేది అధికారిక ప్రకటన వస్తే తప్ప తెలియదు.

